LVPEI
So that all may see

# వార్తలు @ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

జనవరి 2016

**మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు**

## తేజ్ కొహ్లి కార్నియా సంస్థ ప్రారంభం







2015 డిసెంబర్ 11వ తేదీన స్వీడన్ లిన్కోపింగ్ యూనివర్సిటీకి చెందిన డా మే గ్రిఫిత్ మరియు ఆమె శాస్త్రవేత్తల బృందం సహకారంతో మరియు తేజ్ కొహ్లి మరియు అతని ఫౌండేషన్ ఆర్థిక మద్దతుతో ఎల్విపిఇఐ తేజ్ కొహ్లి కార్నియా ఇన్స్టిట్యూట్ (టీకేసిఐ)ను ప్రారంభించింది. కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాల గవర్నర్ గౌరవనీయులు శ్రీ ఈఎస్ఎల్ నరసింహన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర పంచాయతీ రాజ్ & ఐటీ మంత్రి శ్రీ కేటీ రామారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

## ఒడిషా బెర్హంపూర్లో అర్జున్ వనే నేత్ర కేంద్ర ప్రారంభం



2015 డిసెంబర్ 13వ తేదీన బెర్హంపూర్లో ఎల్విపిఇఐ 15వ ద్వితీయ శ్రేణి కేంద్రం, ఒడిషాలో మూడవది అయిన అర్జున్ వనే నేత్ర కేంద్రాన్ని ఒడిషా ముఖ్యమంత్రి గౌరవనీయ శ్రీ నవీన్ పట్నాయక్ ప్రారంభించారు. ఈ కేంద్రం సావిత్రి వనే ఛారిటబుల్ ఫౌండేషన్ మరియు మిషన్ ఫర్ విజన్ భాగస్వామ్యంలో స్థాపించబడింది. ఒడిషా రాష్ట్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మరియు సమాచార & పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ అతను సబ్యసాచి నాయక్; బెర్హంపూర్ పార్లమెంటు సభ్యులు శ్రీ సిద్ధాంత మొహాపాత్ర; బెర్హంపూర్ విధానసభ సభ్యులు డా రమేష్ చంద్ర చ్యావు పట్నాయక్; ఛత్రపూర్ విధానసభ సభ్యులు శ్రీ ప్రియాంవు ప్రధాన్; సావిత్రి వనే ఛారిటబుల్ ట్రస్టు స్థాపకులు మరియు వ్యాపారవేత్త శ్రీ అర్జున్ వనే; మరియు మిషన్ ఫర్ విజన్ సీఈవో శ్రీమతి ఎలిజబెత్ కురియన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐపెప్ 2015



నవంబర్24-29 తేదీలలో నిర్వహించిన ఆప్తల్మాలజీలో పోస్ట్గ్రాడ్యుయేట్ విద్యా కార్యక్రమంలో దాదాపు 75మంది పాల్గొన్నారు. ఈ సంవత్సరం ఇది విద్యార్థులకు సంసూచక పరస్పర చర్యలను కల్పిస్తూ మరింత పారస్పరిక పద్ధతిలో నిర్వహించబడింది.

## క్రాస్ టాక్ 2015



2015 డిసెంబర్ 19-20 తేదీలలో తమ పని, అనుభవం మరియు భవిష్యత్తుకై ఆంకాంక్షలను చర్చించడానికి ఎల్విపిఇఐ అన్ని ప్రాంగణాల వైద్య బృందం మరియు శాస్త్రవేత్తల ఒక శిఖర సమావేశం క్రాస్ టాక్ హైదరాబాద్ ప్రాంగణంలోని వెలమాటి సౌభాగ్యవతమ్మ భవనంలోని అద్భుతమైన ఏట్రియంలో నిర్వహించబడింది.

ప్రియ మిత్రులారా



కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన వెలమాటి సౌభాగ్యవతమ్మ భవనంలోకి మీరు ప్రవేశించగానే మిమ్మల్ని పలుకరించే గ్రనైట్ రాళ్ళను దయచేసి గుర్తు తెచ్చుకోండి. నేను అంతర్జాతీయంగా జియోక్రొనాలజీలో (పురాతన వస్తువుల వయస్సును అంచనా వేసే శాస్త్రవేత్త) ప్రఖ్యాతి చెందిన ప్రొఫెసర్ కే వి సుబ్బారావు గారిని వాటి గురించి అడిగినప్పుడు ఆయన ఆ మూడు రాళ్ళ వయస్సును అత్యాధునిక పద్ధతులలో అంచనా వేయడానికి ఒక చిన్న నమూనాను తీసుకువెళ్ళారు. ఆయన ఆ క్రింది ఫలితాలను మనకు పంపారు.

(గ్రనైట్: భూపటలంలోపల మెల్లగా చల్లబడిన శిలాద్రవంనుంచి దాదాపు 2500 మిలియన్ సంవత్సరాల క్రితం (భూమి వయస్సు – 4600 మిలియన్ సంవత్సరాలు) ఏర్పడిన కరుకు కణాలున్న అగ్నిశిల.

ఖనిజ కూర్పు: క్వార్ట్జ్ (స్ఫటికశిల), ప్లాజియోక్లేస్, పొటాష్ ఫెల్డ్స్పార్, బయోటైట్, ఆంఫిబోల్

రసాయనిక కూర్పు: $SiO_2$ 70 %, $Al_2O_3$ 13 %, $Fe_2O_3 + FeO$ 2.5 %, $Na_2O + K_2O$ 8 %.

సంక్షిప్తంగా, గ్రనైట్ రాళ్ళు 2500 మిలియన్ల సంవత్సరాలవి. ఈ గ్రనైట్ అనేక వేల తరాల ప్రజలను (బహుశా 7500 తరాలు) గమనిస్తూ ఇంతకాలం విధేయతతో నిలచి ఉన్నది. అందుకే, ఈ రాయి మన "వృద్ధ విశ్వాసపాత్రుడు" – మన సంస్థను, ఇక్కడ పనిచేసే మనను కాపాడుతున్నది. మనమెంత అదృష్టవంతులం!

ప్రొఫెసర్ డి బాలసుబ్రమణియన్

(ప్రొఫెసర్ కైగాల వెంకట సుబ్బారావు ప్రఖ్యాత భూగోళ శాస్త్రవేత్త మరియు జియోక్రొనాలజిస్ట్. పదవీ విరమణకు ముందు ఐఐటి భూశాస్త్రాల విభాగంలో పనిచేశారు.)

## పురస్కారాలు & గౌరవాలు

స్యూడోఎక్స్ఫోలియేషన్ సిండ్రోమ్ కొరకు మోలెక్యులర్ మార్కర్ల గుర్తింపులో తన పనిని కొనసాగించడానికి అపర్ణా రావుకు డిబిటి వెల్కం అలియాన్స్ ఇంటర్మీడియట్ ఫెలోషిప్ లభించింది.

సీఎస్ఐసి, స్పానిష్ నేషనల్ రిసెర్చి కౌన్సిల్ వారి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆప్టిక్స్ విజువల్ ఆప్టిక్స్ మరియు బయోఫొనెటిక్స్ లాబ్తో భాగస్వామ్య గ్రాంటు పురస్కారం ఐ-కోఆప్ 2015 (సైంటిఫిక్ కోఆపరేషన్ డెవెలప్మెంట్ ప్రోగ్రాం) ఎల్విపిఇఐకు లభించింది. ప్రాజెక్టు: 'క్వాలిఫయింగ్ క్రిస్టలైన్ & ఇన్ట్రాక్యులర్ లెన్స్ ఆప్టిక్స్'. పరిశోధకులు: సీఎస్ఐసీకు చెందిన ప్రొఫెసర్ సూసన మార్కోస్; ఎల్విపిఇఐకి చెందిన వీరేంద్ర సాంగ్వాన్, ముఖేష్ తనేజా మరియు ఆషిక్ మహమ్మద్.

2015 డిసెంబర్ 4-5 తేదీలలో హైదరాబాద్ కిమ్స్లో హెల్త్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (హెచ్ఐఎం) ఇండియా ఇన్ఫో నిర్వహించిన మొదటి జాతీయ సమావేశంలో ఆంథోనీ విపిన్ దాస్ 'ఐ స్మార్ట్ ఈఎంఆర్: డోర్ స్టెప్స్ టు బోర్డ్ రూం'కు ఉత్తమ పేపర్ మరియు ఉత్తమ ప్రదర్శన పురస్కారాలను అందుకున్నారు. ఈ సమావేశంలో కిషోర్ బాబు నిర్వహణా కోశాధికారి మరియు మోడరేటరుగా వ్యవహరించారు.

అలహాబాదులో 2015 నవంబర్ 28-29వ తేదీలలో జరిగిన 49వ ఉత్తరప్రదేశ్ స్టేట్ ఆప్తల్మలాజికల్ సొసైటీ సమావేశంలో పూర్వ విద్యార్థి కోమల్ మిట్టల్ తన ప్రెజెంటేషన్ 'స్టడీ ఆఫ్ రిస్క్ ఫాక్టర్స్ ఫర్ అగ్రెసివ్ పోస్టీరియర్ ఆర్వోపి'కి మోహన్ లాల్ బంగారు పతకాన్ని గెలుచుకున్నారు.

2015వ సంవత్సరంలో రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి (ఆర్ఐఈబీ) 5000 టిష్యూలను సేకరించి మొట్టమొదటిసారి రికార్డు స్థాపించింది.

## అతిధులు

డా ఇవాన్ సొవాని, డైరెక్టర్; డా స్యుమర్తి, హెడ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్; డా యుహపుత్ర ట్రిస్టాంటో, హెడ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్; సిసెండో ఐ హాస్పిటల్, బందుంగ్, ఇండొనేసియా; 1-3 డిసెంబర్.

డా టోనీ ఆల్డవే, ప్రొఫెసర్ ఆప్తల్మాలజీ, జూల్స్ స్టెయిన్ ఐ ఇన్స్టిట్యూట్, యూసిఎల్ఎ, కాలిఫోర్నియా, యూఎస్ఏ; డా సతీష్ శ్రీనివాసన్, కన్సల్టెంట్ ఆప్తల్మాలజిస్ట్ ఐర్షైర్, స్కాట్లాండ్; ఆలీ హవిలాండ్, కో ఆర్డినేటర్; జోసీ నోవా, గ్లోబల్ కోఆర్డినేటర్; సర్జన్ ట్రెనింగ్ ప్రోగ్రామ్స్, సైట్లైఫ్, సియాటెల్; సైట్లైఫ్ వర్కుషాప్; 30 నవంబర్ – 3 డిసెంబర్

డా సంజీవ్ అరోరా, డైరెక్టర్, ప్రాజెక్ట్ ఎకో – ఎక్స్టెన్షన్ ఫర్ కమ్యూనిటీ హెల్త్ కేర్ ఔట్కమ్స్; ప్రొఫెసర్ – డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్; యూనివర్సిటీ ఆఫ్ న్యూ మెక్సికో హెల్త సైన్సెస్ సెంటర్; అతిధి ఉపన్యాసం – 'డెమోక్రటైజింగ్ మెడికల్ నాలెడ్జ్ : ఇంప్రూవింగ్ హెల్త్ కేర్ యాక్సెస్ టు రూరల్ పాప్యులేషన్స్' 22 డిసెంబర్

నతాషా డి అగ్రోసా, గివింగ్ అకౌంట్ స్పెషలిస్ట్; ఆనా ఓ' కోనెల్, డైరెక్టర్ ఆఫ్ గివింగ్ ట్రిప్స్; రూథ్ ఐసెన్బర్గ్, మేనేజర్ గివింగ్ ట్రిప్స్; మరియు హీడీ ఫేజ్, డైరెక్టర్, సేవా ఫౌండేషన్; గ్రామీణ సేవలనందించేందుకు ఎల్విపిఇఐకి మద్దతుగా టీఓఎంస్ కార్యక్రమం "వన్-ఫర్-వన్ గివింగ్ ఐసైట్"లో భాగంగా తూడుకుర్తిలోని కుచ్చుకుల్ల రామచంద్రా రెడ్డి ద్వితీయ శ్రేణి కేంద్రం మరియు నాగర్కర్నూల్ దృష్టి కేంద్ర సందర్శన.

## వార్తలు@జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం



పునరావాస ఉపయోక్తలకు వృత్తి శిక్షణ 2015 నవంబర్ 21వ తేదీన నిర్వహించబడింది. 30 మంది ఉపయోక్తలకు కొవ్వొత్తులు, తేలే కొవ్వొత్తుల స్టాండ్లు మరియు పేపరు బ్యాగుల తయారీ నేర్పబడింది.



ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులకు వర్కుషాపు – ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రత్యేక విద్యా విభాగంలోని 23 మంది విద్యార్థులకు దృష్టి సమస్యలు మరియు పునరావాస సేవలలో వర్కుషాపుని 2015 నవంబర్ 26వ తేదీన నిర్వహించారు.





5వ సమీకృత ఫన్ క్యాంపు – 2015 డిసెంబర్ 13వ తేదీన పునరావాస కేంద్రంచే నిర్వహించబడిన క్యాంపులో 100కు పైగా దృష్టి సమస్యలున్నవారు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఆటపాటలతో సరదాగా గడిపారు.



ప్రత్యేక ఒలంపిక్స్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఓపెనింగ్ ఐస్ కార్యక్రమంలో 2015 నవంబర్ 16–20 తేదీలలో 256 ప్రత్యేక క్రీడాకారులు పాల్గొన్నారు. వారికి వక్రీకరణ దోషాలు, వర్ణాంధత్వం, శుక్లం, రెటీనా మరియు కార్నియా సమస్యలు, గ్లకోమా మరియు మెల్లకన్నుల కొరకు పరీక్షలు చేసారు.

> 2006 స్థాపించినప్పటినుంచీ మీ భువనేశ్వర్ ఆసుపత్రిలో నేను నాన్–పేయింగ్ (ఉచిత) రోగిని. గత సంవత్సరం జూన్ 2014లో డా. సంఘమిత్రా దాస్ నాకు గ్లకోమా శస్త్రచికిత్స చేసారు. అందుకు నేను మనస్సూర్తిగా ఆమెకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నాకూ, నా కుటుంబానికి ఈ అనుభవం తిరుపతి వెంకటేశ్వర స్వామి గుడిలో ధర్మ దర్శనం చేసుకున్నప్పుడు కలిగే అనుభవంలాగా ఉన్నది. 50 లేదా 300 రూపాయలు కట్టిన భక్తులు ధర్మదర్శనం చేసుకునే భక్తులతో కలసిపోయి, చివరికి అందరూ ఒకటిగా భగవంతుడి ఆశీర్వాదాలను కోరుకున్నట్లు, మీ ఆసుపత్రి కూడా పేయింగ్ మరియు నాన్–పేయింగ్ రోగులనే తారతమ్యం లేకుండా అవే సేవలను అందరికీ అందిస్తున్నది.
> – చిలకలపల్లి కాళిదాస్

## శిక్షణా కార్యక్రమాలు



ఎల్విపిఇఐ–సైట్ లైఫ్ డిఎస్ఈకె స్కిల్స్ ట్రాన్సుర్ కోర్సు 4వ ఎడిషన్ 2015 నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకూ నిర్వహించబడింది. ఎల్విపిఇఐ కార్నియా ఫాకల్టీతో సహా అమెరికా లాస్ ఆంజిలెస్‌లోని జులెస్ స్టెయిన్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డా ఆంథోనీ ఆల్డవే మరియు స్కాట్లాండులోని సౌత్ ఐర్షైర్ ఐ క్లినిక్ అండ్ లేజర్ సెంటరుకు చెందిన డా సతీష్ శ్రీనివాసన్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో 15 మంది పాల్గొన్నారు.

ట్రెయినర్స్ ట్రెయినింగ్ ఇన్ ఆప్టికల్ డిస్పెన్సింగ్ (టిటిఒడి) – బాష్ అండ్ లాంబ్ స్కూల్ ఆఫ్ ఆప్టొమెట్రీలో 2015 నవంబర్ 2 నుంచి డిసెంబర్ 11 వరకూ నిర్వహించిన కార్యక్రమంలో 24 మంది పాల్గొన్నారు – భారతదేశం నుంచి 7, శ్రీలంక నుంచి 6, నేపాల్ నుంచి 7 మరియు బాంగ్లాదేశ్ నుంచి 4. ఈ కార్యక్రమాన్ని డబల్యూహెచ్చో మరియు ఐఏపీబీ మద్దతుతో నిర్వహించారు.



## భువనేశ్వర్‌లో 10వ బహిరంగ ఉపన్యాసం



ఎల్విపిఇఐ భువనేశ్వర్ నిర్వహిస్తున్న బహిరంగ ఉపన్యాసాల శృంఖలలోని ఆఖరి ఉపన్యాసాన్ని ప్రఖ్యాత చలనచిత్ర నిర్మాత శ్రీ సబ్యసాచి మొహపాత్ర 2015 డిసెంబర్ 15వ తేదీన వెలువరించారు. ఆయన ప్రపంచవ్యాప్తంగా తన ప్రయాణాన్ని, అనుభవాలను పంచుకున్నారు.

## వార్షికోత్సవాలు

జాస్తి వి రమణమ్మ చిల్డ్రన్స్ ఐ కేర్ సెంటర్, కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్, 18వ వార్షికోత్సవం; 1 డిసెంబర్.

శృంగవరపుకోట విజన్ సెంటర్, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్, 5వ వార్షికోత్సవం; 13 డిసెంబర్.

చోడవరం విజన్ సెంటర్, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్, 5వ వార్షికోత్సవం; 13 డిసెంబర్.

మలియపుట్టి & పైడిభీమవరం విజన్ సెంటర్స్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్, 2వ వార్షికోత్సవం; 13 డిసెంబర్

జన్నారం విజన్ సెంటర్, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా, 8వ వార్షికోత్సవం; 18 డిసెంబర్.

భోస్లే గోపాలరావు పాటిల్ ఐ సెంటర్, ముధోల్, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా, 19వ వార్షికోత్సవం; 20 డిసెంబర్.

టెక్కలి విజన్ సెంటర్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్, 2వ వార్షికోత్సవం; 20 డిసెంబర్.

జైనూర్ విజన్ సెంటర్, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా, 8వ వార్షికోత్సవం, 27 డిసెంబర్.

వివేకానంద విజన్ సెంటర్, రామకృష్ణామఠ్, హైదరాబాద్, తెలంగాణా, 2వ వార్షికోత్సవం; 27 డిసెంబర్.

నరసాయపాలెం విజన్ సెంటర్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, 1వ వార్షికోత్సవం; 28 డిసెంబర్.

కొత్తవలస విజన్ సెంటర్, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్, 4వ వార్షికోత్సవం; 29 డిసెంబర్.

కె కోటపాడు & కసింకోట విజన్ సెంటర్స్, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్, 4వ వార్షికోత్సవం; 29 డిసెంబర్.

## ఆ సమయం, ఈ రోజు, అప్పుడు

మన నిర్మాణాత్మక సంవత్సరాలు 1987–1988లలో మనం సగటున 65 కార్నియా మార్పిడులను చేసేవాళ్ళం. మార్పిడికోసం అశాంతిగా వేచిచూసే రోగుల పెద్ద పట్టీ ఎప్పుడూ ఉండేది. అందులో కొందరు దూరప్రాంతాలనుంచి వచ్చి, తమ వంతుకోసం నెలల తరబడి వేచిచూసేవారు. ఎందుకంటే అప్పుడు ఎంకే మీడియం వంటి కార్నియాలను భద్రపరిచే మీడియం ఉండేది కాదు. కాబట్టి రాత్రి, పగలు ఏ సమయంలోనైనా గ్రాఫ్టు శస్త్రచికిత్స దాతనుంచి నేరుగా గ్రహీతకు చేసేవారు.

అప్పటినుంచీ తేజ్ కొహ్లి కార్నియా సంస్థ ప్రారంభంవరకూ ఇది ఒక సుదీర్ఘ ప్రయాణం, ఇందులో మన విజయ సాధనలో మరింత ఎత్తులకు ఎదుగుతామని ఆశిద్దాం!

– విజయా ఎల్ రామం

## దాతలు – డిసెంబర్

హైదరాబాద్
అశోక్ మాల్పానీ
ఎ వి ఆర్ జె శర్మ
బి వి కుమార్
డి దీపిక
దివ్యా రావు
జి చంద్రశేఖర్
రెహాన్ నోరాన్హా
సామ్యూల్ బాలసుందరం
శ్రీదేవి పెన్మెచ్చ
శివశంకర్ కొలిచిన
తన్వి
టి ఎస్ ఆర్ ఆంజనేయులు

భువనేశ్వర్
కే సి మొహంతి
కీర్తిమయీ రౌల్
రుద్ర నారాయణ్ బెహరా
సంఘమిత్ర దాష్

విశాఖపట్నం
డి వి ఆర్ ఎస్ రామారావు
బి కాశీ ప్రసాదరావు
గొట్టుముక్కల సీతారామరాజు
ఐ వి రఘుకుమార్
కల్లూరి శ్యామల
కె సూరిబాబు S/o కె అక్కులు
కె వి ఎస్ సత్యకుమార్
పి వి ఎస్ లక్ష్మీకళ
రాణి కమలాదేవి
ఎస్ ఆర్ ఎల్ లిమిటెడ్
నీలిమా టైమ్స్

పశ్చిమ గోదావరి
డి సంజీవరాజు
కె వెంకట్రాయుడు & కె పరవతి దేవి

విజయనగరం
సత్య సూర్యప్రకాష్
పూసపాటి కృష్ణంరాజు

మహబూబ్ నగర్
కనుమూరి లక్ష్మీనరసింహరాజు

కొచ్చిన్
జాయ్ అలుక్కాస్ ఫౌండేషన్

కోల్‌కత్తా
నారాయణ్ కుమార్ ఖైతాన్
సుధీర్ ప్రకాష్
తులారాం రతన్ లాల్ గోయంకా ట్రస్ట్

చెన్నై
అప్పాసామి అసోసియేట్స్

జబల్పూర్
ఆయుష్ టండన్స్

పూణె
మరీనా బిజోయ్

ముంబయి
గౌరీప్రసన్న దాష్
రాజ్‌కుమార్ సెక్సారియా, శ్రీ కుడిలాల్ గోవింద్రం సెక్సారియా ఫౌండేషన్

న్యూఢిల్లీ
సోమానీ ఫౌండేషన్

షిల్లాంగ్
ముస్తాక్ అహ్మద్ లస్కర్

దుబాయ్
సైబల్ బానర్జీ
రయాస్ అహ్మద్ రోహిలె

ఫ్లోరిడా
ఫిలెమొన్ చెరుకుపల్లి

జపాన్
నొబువో ఇషిదా


ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఎక్స్‌టెన్షన్: 91 40 30484669/30484670
ఈ–మెయిల్ : info.hyd@lvpei.org

పాటియా, భువనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ–మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ–మెయిల్: info.vizag@lvpei.org

కోదే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ–మెయిల్: KVC-appointment@lvpei.org